శిలల పూజలందు శ్రేష్ఠుండు నీవాడు
ప్రజలమెప్పు కొరకు పాటు పడియు
ఇట్టి పూజలెల్ల ప్రజలు మెచ్చిరిగాని
శివుడు మెచ్చుసేవ చేయరయ్యా.

చదువు చదివి చదివి సద్గుణములు లేక
ప్రజల బాధపెట్టి బ్రతుకువాడు
ఇట్టి చదువుకన్న నయము గాడిద
బరువుమోసి తాను బ్రతుకుచుండు.

ప్రేమ రూపంబు దైవంబు ప్రేమ మయము
ప్రేమ ప్రేమతో సంధింప నేమమగును
కాన ప్రేమను పూర్తిగా కలిగియున్న
అద్వితీయంబు చేరంగ అర్హుడగును.

ప్రేమస్వరూపులారా!

భగవంతుడు పరిపూర్ణ ప్రేమమయుడు. అట్టి ప్రేమనే సర్వుల యందు సమత్వంగా వెదజల్లుతూ వుంటాడు. పరిమళమైన పుష్పములు కుడి చేతి యందుంచుకున్నను, ఎడమ చేతి యందుంచుకున్నను సుగంధము ఒక్కటే. అదే విధముగనే భగవంతునకు హితులు అహితులు అను భేదము లేదు. వారి వారి భావములను పురస్కరించుకొని కేవలము యద్భావం తద్భవతి అన్నట్లుగా భగవంతుని యందు కూడను భేదములను సృష్టించి భగవంతుడు భేదమయుడు అనే మార్గములో జీవిస్తూ వుంటారు. సజ్జనులు, దుర్జనులు అనిగాని, హితులు అహితులు అనిగాని, దుష్టులు సన్మార్గులు అనిగాని ఎట్టి భేదము భగవంతునకు లేదు. ఇనుప గొడ్డలి గంధపు చెట్టును నిర్దాక్షిణ్యముగా నిర్మూలంగా నరికినప్పటికిని ఆ గంధపు చెట్టు ఆకఠినమైన గొడ్డలికి కూడను తన సుగంధమును అందిస్తూ వుంటుంది. అదే విధముగనే ఎట్టివారికైనను సమప్రేమచే వారిని ప్రేమించి, వారిని ఆదరించి అనుగ్రహించి ఆనందమును అందించుటకు భగవంతుడు సంసిద్ధుడై వుంటాడు. కాని సంకుచితమైన భావములు కల వ్యక్తుల యందు భగవంతుని యొక్క సమత్వమును గుర్తించుకోటం చాలా కష్టము. నిజమే. చేపల వ్యాపారము తెలిసిన వానికి వజ్రముల విలువ యేరీతిగా గుర్తించగలడు. వారివారి స్థితిగతులను పురస్కరించుకొని దైవము యొక్క శక్తిసామర్థ్యములను తన మనోభావమునకు సరియైనట్లుగా వారు అనుభవిస్తూ వుంటారు.

ఇట్టి సంకుచితమైన భావములు దూరము గావించుకొనవలెనన్న ప్రేమను

225128902

పెంచుకోవాలి. ఈ ప్రేమ పెరిగే విధానము ఏమిటి? ఇచ్చుకోటము, క్షమించటము వీటి ద్వారా మానవుడు ప్రేమ జీవి తుడౌతాడు. కనుక నిరంతరము భగవంతునకు హృదయాన్ని యిచ్చే స్థితిలో వుంచుకోవాలి. కానీ యీనాడు ఆవిధమైన పవిత్ర భావములు కోల్పోయి పుచ్చుకోటము మరచిపోవటము వీటిని మాత్రమే పెంచుకుంటున్నారు. భగవంతుని ప్రేమను, భగవంతుని అనుగ్రహమును, భగవంతుని ఆనందమును తాము పుచ్చుకొని తిరిగి ఆపుచ్చుకున్న దానిని తగిన కృతజ్ఞత లేకుండా సంచరించటము చేత స్వార్థపై అనేక విధములుగా సంకుచిత భావములను పొందుచున్నాడు. యత్ర యోగీశ్వర కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః. అన్నాడు సంజయుడు. మానవుడు తన జీవితములో ఆనందమును, సుఖమును, విజయాన్ని సాధించాలని అనేక విధములైన ప్రయత్నములు చేస్తున్నాడు. కాని యిట్టి విజయమును, యిట్టి ఆనందమును, యిట్టి అనుగ్రహమును పొందాలనుకుంటే ఏ విధమైన మార్గములో మనము జీవించాలి. ఎక్కడ భగవంతుడున్నాడో ఆ భగవంతుని ప్రక్కలోనే తానుండాలి. పార్థుడనగా పృథ్వీపుత్రుడైన మానవుడే. మానవుడు దైవమునకు ప్రక్కనైనా గాని లేక దైవము మానవునకు ప్రక్కనైనా గాని వుండినప్పుడు యీ విజయము మనకు సంభవిస్తుంది. కాని యీనాడు యిది రెండూ యేమాత్రం జరగటంలేదు. తానెక్కడో దైవమెక్కడో అనే భావము చేతనే తన జీవితాన్ని వ్యర్థం గావించుకుంటున్నాడు మానవుడు. మానవుని యొక్క శ్రేయమేమిటని వాడు గుర్తించటం లేదు. కనుక మన శ్రేయాన్ని మనం మరువకుండా గుర్తుంచుకోవాలి.

మానవుని యొక్క శ్రేయం యేమిటని అన్ని దేశముల వారు, మతముల వారు దీని గురించి పరిశోధనలు సలుపుతూ వచ్చారు. అట్లా జరుపుతూ రావటం చేత మతములు అనేక విధములుగా వ్యాపిస్తూ వచ్చాయి. ఈ క్రిస్టియన్ మతమునకు జీసస్ ప్రధానుడు. ఈ జీసస్‌కు పూర్వము రెండు వేల సంవత్సరముల పూర్వము యూదులని ఒక తెగవారు వుండేవారు. వీరి యొక్క మతమునకు ఒక విధమైన దృఢ విశ్వాసము కల్గి, పవిత్రమైన భావం చేత జుడాయిజం అనే పేరుతో అభివృద్ధి గావించుకుంటూ వచ్చింది. ఈ మతమునకు స్థాపకుడు మోజెస్. ఈ మతమునకు స్థాపకుడు మోజెస్ అయినప్పటికిని గురువు రాబీట. ఈ మోజెస్, రాబీట్ కూడా భగవంతుని అనుజ్ఞ వల్లనే ప్రపంచమునకు బోధిస్తూ వున్నారు అనే విశ్వాసం యీ యూదులందు గాఢంగా వుండేది. ఇంతే కాక వారు భగవంతుడే ప్రత్యక్షముగా వచ్చి యీ ఇజ్రాయిల్ జనములందరిని కాపాడుతాడనే విశ్వాసం కూడా వుండేది. మెస్సయ్యా వస్తాడని అతడే యీ ఇజ్రాయిల్ జనములందరిని కాపాడుతాడని విశ్వాసంతో ఎదురు చూస్తూ వచ్చారు. ఇలాంటి పరిస్థితియందే నజరత్ అనే గ్రామమునందు మేరీ జోసెఫ్ అనే దంపతులు వుండేవారు. వీరిరువురికి జన్మించిన పుత్ర రత్నమే జీసస్. మొగ్గ పుట్టగనే అందరిని ఆహ్వానించటం లేదు మొగ్గ. కాని ఆ మొగ్గయందు వెలువడిన పరిమళమే అందరిని దాని దృష్టికి లాక్కొంది. అదే విధముగనే యీ జీసస్ పుట్టిన తరువాత క్రమక్రమేణా అనేక మంది అనేక రీతుల ఆ బిడ్డను విచారించుకుంటూ వచ్చారు. మొదట దర్శించిన వారు ముగ్గురు అరేబియన్ రాజులు. ఒక రాజు ఆ బిడ్డను

225128903

చక్కగా చూసి చెప్పాడు 'ఈ బిడ్డ భగవంతుని అమితంగా ప్రేమించే వానిగా తయారౌతాడని. ఇంకొక చక్రవర్తి చెప్పాడు కాదు కాదు. భగవంతుడే యీ బిడ్డను అమితంగా ప్రేమిస్తాడని. ఇంకొక రాజు చెప్పాడు భగవంతుడే తాను. తానే భగవంతుడు అని. అనగా దీని యొక్క అంతరార్థము ఏమిటి? భగవంతుని ప్రేమించే వారంతా మెసెంజర్సు అని. భగవంతుడే తమ్మల్ని ప్రేమించినప్పుడు వారు son of God అని. బ్రహ్మవిత్ బ్రహ్మైవ భవతి. అని తన తత్వమంతయు భగవంతునియందు యిముడ్చి ద్వైత భావము లేక ప్రేమించే సమయంలో తండ్రి కుమారులిద్దరు ఒకటే. I and my Father are one అన్నాడు. ఈ జీసస్ పుట్టినప్పటి నుండి సామాన్యమైన బిడ్డవలె కాక చాలా అధికమైన దైవభావము కల తేజస్సుతో ప్రకాశిస్తూ వుండేవాడు. విలక్షణమైన గుణములు కలిగినటువంటి వాడు. దీనికి తగినట్లుగా తల్లి తండ్రి కూడా భగవంతునికి పరమ భక్తులు. మేరీ కూడను చిన్న బిడ్డకు నిరంతరం భగవంతుని యొక్క కథలు, భగవంతుని గుణగణావిశేషములను అమితంగా బోధిస్తూ వుండేది. అగ్నికి గాలి తోడైనట్లుగా ఆ జీసస్ యొక్క భావములకు, తల్లి తండ్రుల యొక్క ప్రబోధలు మరింత పుష్పింపచేశాయి. ఈ విధముగా పెరుగుతూ వచ్చాడు జీసస్.

యూదులకు ప్రధానమైన స్థానం జెరూసలెం. అక్కడ యూదులందరూ చేరి అనేక విధములుగా ప్రార్థనలు సలుపుతూ వుండేవారు. ఈ జీసస్‌కు 12సం॥లు వున్నప్పుడు తల్లిదండ్రులు జెరూసలెం వెళ్ళాలని కుమారుని కూడా తీసుకొని వెళ్ళారు. ఈ జెరూసలెంలో అనేక వింతలు విచిత్రములు చూస్తూ ఆ వైభవాల లోపల కుమారుని మరచిపోయారు. అనేక వేల మంది చేరిన గుంపులలో యీ జీసస్ తప్పించుకున్నాడు. తదుపరి మేరీ, జోసెఫ్ చూసి తమ కుమారుడు లేడని అనేక విధములుగా దుఃఖించి అనేక ప్రాంతములు వెతికారు. కాని ఎక్కడా కనుపించలేదు. కడపటికి విసుగు చెంది దేవమందిరములో పోయి చూసేటప్పటికి అక్కడ ఒక రాబి బోధన చేయుచుండగా ఒక మూలన కూర్చుని జీసస్ చక్కగా శ్రద్ధా భక్తులతో వింటున్నాడు. ఆ బాలుని చూచిన తక్షణమే తల్లి ఒకవైపున దుఃఖము ఒకవైపున ఆనందము రెండూ కూడా చేరి కుమారుని కౌగలించుకున్నది. నీ కోసం అనేక విధములుగా వెతికి చాలా బాధపడ్డాము నాయనా అని చెప్పింది. అప్పుడు చెప్పాడు జీసస్. అమ్మా! నేను నా తండ్రి దగ్గర క్షేమంగా వున్నప్పుడు మీరు బాధపడవలసిన అవసరమేమిటి? ఇది దైవము యొక్క మందిరము. నా తండ్రి యొక్క యిల్లు. ఆ యింటిలో ఎట్టి క్షేమమునకు కొరత వుండదు. అట్టి అమృతమయమైన అఖండమయమైన యీ మందిరములో నేను క్షేమంగా వున్నాను. అనగా పండ్రెండవ సంవత్సరమునుండి యీ జీసస్ చాలా దైవము యొక్క తత్వమును, శక్తిసామర్థ్యములను ప్రజలకు చాటటమే కాకుండా తాను కూడా ఆచరించి ఆనందించి అనుభవిస్తూ వచ్చాడు. తదుపరి యింటికి వెళ్ళి తండ్రి వడ్రంగి పనిలో వుండేవాడు, తండ్రికి నిరంతరము ఆ పనియందు సహాయము సహాయము చేసి అన్నివిధములుగానూ తోడుగా వుండేవాడు. ఈ విధంగా వుండగా కొంత కాలమునకు జోసెఫ్ మరణించాడు.

దీనిలో మరీ చాలా బాధపడుతూవుంది. అమ్మా! మానవ జీవితం యొక్క లక్ష్యం ఏమిటి? మనం ఎక్కడ నుండి వచ్చాము? మనం చేయవలసింది యేమిటి? వీటిని మరచి భౌతికమైన, లౌకికమైన యీ జగత్తంతయే స్థిరంగా వుండగలదని భ్రమించి, భావించి కాలమును వ్యర్థం చేసుకుంటున్నాము. నరుడు అనగా ఆత్మయని అర్థము. ఆకాశాది పంచభూతములు కూడను యీ ఆత్మనుండియే ఆవిర్భవించినవి. వీటికి నారములని పేరు. నారములకధిపతి యైనవాడు కనుకనే భగవంతునికి నారాయణుడని పేరు. దీనిని పురస్కరించుకొనియే ప్రతి మానవుడు ఆత్మస్వరూపుడే. ఆత్మనుండి ఆవిర్భవించిన యీ మానవుడు అంతములో కూడిన అవిద్యలో, అనాత్మలో ప్రవేశించుచున్నాడు. ఈ లోక సంబంధమైన సమస్త క్రియలు కూడను ఆనందమును గాని, వైభవమును గాని, సుఖమును గాని, శాంతిని గాని ఇయ్యవు. అన్నీ అనిత్య స్వరూపములు. కనుకనే నేనింక ప్రజలలో ప్రవేశించి యీ అనాత్మ యొక్క భావములను వారికి బోధించి ఆత్మవైపు వారి మనస్సును మరల్చటానికి వచ్చాను అని తల్లితో చెప్పి నమస్కరించి యిల్లు వదిలాడు.

అక్కడనుండి జమటూక్ అనే నదీ తీరమునకు వెళ్లాడు. అక్కడకు వెళ్లి స్నానము చేసి యూసఫ్ అనే గురువు దగ్గర ఒక మంత్రమును నేర్చుకుని దీక్షను పూనాడు. నలబై దినములు. విచారణ చేశాడు. జీవితమంటే యేమిటి? జీవితము యొక్క గమ్యము ఏమిటి? దీని ఆశయము ఏమిటి? ఈ మానవత్వంలో మనం చేయవలసిన పని యేమిటి అనే విచారణలో నలభై దినములు చాలా కఠినమైన దీక్ష పూనాడు. ఎంతకాలము మనము జీవించినప్పటికి, తిండి నిద్రాదులతోనే మనం యీ జీవితాన్ని అంత్యము చేస్తున్నాము. నూతనమైన మార్గము మనము యేమాత్రము చేపట్ట లేక పోతున్నాము. తాను, తన కుటుంబము పోషించుకునే నిమిత్తమై కాలమంతా వ్యర్థము చేస్తున్నాము. అందరిని పోషించేవాడు భగవంతుడే. కనుక ఎవరినెవరు పోషించుకోటం? ఈ విధంగా విచారణ చేస్తూ వచ్చాడు. మూడు విషయాలు జగత్తుకు చక్కగా నాటాడు. భగవంతుడు ఒక్కడే. అతను మహాశక్తులతో కూడినటువంటి వాడు. మహత్తరమైన మహత్తులు కలిగినటువంటి వాడు. ఆ మహత్తులు ప్రజలకు చూపి ప్రజలను తన వైపుకు మరల్చుకొనేందుకు ప్రయత్నం చేసేవాడు. ఈ నాటి మానవులు శక్తులను చూసే దైవం వైపుకు దృష్టి మరల్చుతారు. ఎవరిని బాధించకూడదు. సర్వజీవులందు వుండినవాడు పరేశుడొక్కడే. ఎవరిని బాధించినా, నొప్పించినప్పటికిని దైవమునకే యీ బాధ సోకుతుందని పూర్తి నిర్ణయం గావించుకొని ఆ కఠినమైన అరణ్యం నుండి వెనుకకు బయలుదేరాడు. అప్పటినుండి యీ ప్రబోధలు ప్రజలలో చాలా పవిత్రమైన భావంతో, ఉల్లాసమైన హృదయంతో ప్రజలను రంజింప చేసే మాటలతో వారికి బోధిస్తూ వచ్చాడు. ఈ విధంగా ప్రచారం సల్పుతూ రాత్రింబవళ్లు విచారం లేకుండా, ఆహారం లేకుండా భగవంతుని యొక్క శక్తులనే విధంగా యీ ప్రజలలో ప్రవేశింప చేయాలి, ఏ విధంగా యీ ప్రజల మనస్సులో భగవంతుని భావన నిల్పాలి అనే భావంతో తన కార్యక్రమంలో పాల్గొన్నాడు.

తిరిగి గ్రామములో ప్రవేశించి జరూసలంలో పోయి చేరాడు.

అక్కడ వ్యాపారమంతా కూడా లౌకికమైన వ్యాపారంగా కనుపించింది. ఇలాంటి పవిత్రమైన దైవ మందిరంలో యిలాంటి హింసాత్మక పనులు జరుప వచ్చునా? ఈ లౌకికమైన వ్యాపారములకు సంబంధించినది కాదు ఆధ్యాత్మికము. అందరూ యీ ఆధ్యాత్మిక వ్యాపారంలో ప్రవేశించండి అని బోధిస్తూ వచ్చాడు. ఈ ఆధ్యాత్మిక ప్రచారంగాని, ఆధ్యాత్మిక ప్రేమ తత్వముగాని కేవలం one way traffic కాదు. ఒక్క మార్గంలోనే ప్రయాణించేది కాదు. ఇది give and take. ఇచ్చి పుచ్చుకునేది అన్నాడు. నీ ప్రేమను భగవంతునికి యివ్వాలి. భగవంతుని ప్రేమను నీవు పొందాలి. ప్రేమకు ప్రేమనే సాటిగాని మరొకటి దానికి సాటిరాదు. అన్నాడు. Love is God. ఈ ప్రేమయే ప్రధానమైనదని బోధిస్తూ వచ్చాడు. అన్ని కాలములందు మంచి అంటే గిట్టనివారు అనేక మంది వుంటుంటారు. అప్పుడు కూడా యీ జీసస్ ప్రబోధలు నచ్చని వారుండేవారు. వీరందరూ యీ జీసస్ యొక్క ప్రబోధలకు వేలాది మంది గుంపులుగా చేరుతూ ఆనందాన్ని అనుభవిస్తూ వుంటే అసూయాపరులు దీనిలో అభివృద్ధి అవుతూ వచ్చారు. వీరందరు అనేక విరుద్ధమైన కథలనభివృద్ధి పరచి, కడపటికి జీసస్ రాజద్రోహిగా విశ్వసించి అతనిని పట్టి గాగ టౌన్ అనే స్థానంలో అతనిని వురి తీసారు. ఇది అతని ముప్పైవ సంవత్సరంలో జరిగింది.

అప్పటి నుండి జీసస్ యొక్క ప్రబోధలు దినదినాభివృద్ధి నొందుతూ వచ్చాయి. ఈ విధంగా జరుగుతుంటే రోమన్ పాంపే చక్రవర్తి యీ జెరూసలెందు పాలించేసుకున్నాడు. అప్పటినుండి యీ క్రైస్తవ మతాన్ని చాలా అభివృద్ధిగావించుకుంటూ రావాలని చాలా ప్రయత్నం చేస్తూ వచ్చారు. ఎన్ని విధములైన యిబ్బందులు కలిగినప్పటికిని లెక్క చేయక, లక్ష్యము చేయక తనయొక్క లక్ష్యమును వదలక సాధిస్తూ వచ్చాడు. యూదులు క్రైస్తవులను అనేక రకాలుగా బాధిస్తూ వచ్చారు. ఇందులో ప్రధానమైన వ్యక్తి పీటర్. క్రమక్రమేణా యీ మహత్తునంతా దేశానికి చాటుతూ నరిసైన విషయంలో దైవత్వాన్ని లోకానికి వ్యక్తము గావించాలని యీ అనుచరులంతా పూనుకున్నారు. క్రమక్రమేణా 380లో కాన్‌స్టంటైన్ అనే చక్రవర్తి యీ క్రిస్టియన్ మతమును ప్రభుత్వమతంగా నిర్ణయించినాడు. అప్పటినుంచి యీ క్రైస్తు మతము చాలా అభివృద్ధి అవుతూ వచ్చింది. ఐతే యీ క్రైస్తు అనే పదము ఎక్కడినుండి వచ్చింది? గ్రీకు భాషలో క్రైస్తు అనగా అభివ్యక్తుడైన ఎటువంటి వాడు. ఈ రకమైన భావము చేతనే అప్పటి నుండి క్రైస్తు అని నామం జీసస్ కు సార్థకమవుతూ వచ్చింది. అభివ్యక్తుడనే తత్వాన్ని లోకానికి చాటుతూ వుండే నిమిత్తమై యీ జీసస్ కు క్రైస్తు అని పేరు పెట్టారు. ఈ విధమైన ప్రచారము, ప్రబోధము దిన దిన వ్యాప్తి గావించటం చూసి జర్మనీలో లూథర్ అనే సన్యాసి యీ జీసస్ పైన అసూయ అధికం గావించుకున్నాడు. విరుద్ధమైన భావములు అభివృద్ధి పరచి ప్రచారం చేస్తూ వచ్చాడు. ఒక్కొక్కరి మతి వేరువేరుగా వుండటం చేత ఒక్కొక్క భావములు అభివృద్ధి అవుతూ వుంటాయి.

విష్ణువే గొప్పని వైష్ణవులనుచుండ
శంభుండు గొప్పని శైవులనగ
గణపతి గొప్పని గాణాపతులు పలుక
శారద గొప్పని చదువరులన
అల్లా ఘనుడటంచు అల్లతురకలన
మాకు ఏసు అనుచు క్రైస్తవులన
నేను గొప్పయటంచు నాదు భక్తులు చెప్ప
అందరొక్కటే యని కొందరనగ
సర్వజన సమ్మతంబైన సత్యము
అద్వైతంబు కాంచరయ్యామీరు.

సత్యమే దైవము. Truth is God. ఈ సత్యాన్ని ఒక్కటిగా భావించుకొని సర్వమతముల వారు, సర్వదేశముల వారు, సర్వప్రాంతముల వారు, ఒక్క దైవత్వమును ఆశ్రయించుకొని యిది ప్రధానమైన సత్యమని గుర్తించుకోవాలి.

ఈనాడు భగవంతుని మతంలో వెతుకుతున్నారు. కాని మతంలో లభించడు. మతిలో లభిస్తాడు. భగవంతుడు మనసునందే యిమిడివున్నాడు. కాని మతమునందు లేడు. మనసును శోధించి సాధించినప్పుడే యీ దివ్యత్వము మనకు అర్థమవుతుంది. కనుక యీనాటి మానవులు మనసును శోధించటం మాని కేవలం బాహ్యప్రపంచమునందు వెతుకుతున్నారు. అన్నీ మనం భగవంతునికి అర్పితం చేస్తున్నట్లుగా భావిస్తున్నాము. కాని భగవంతుడు ఎక్కడ వున్నాడని. బ్రహ్మార్పణం బ్రహ్మహవిః. బ్రహ్మార్పణం గావించుకుంటున్నామన్నారు. బ్రహ్మ ఎక్కడున్నాడో తెలుసుకోకుండా అర్పితం చేస్తున్నాడు. తనను అంతర్యామి నుండి వస్తోంది. అహం వైశ్వానరో... నేను నీయొక్క హృదయమునందే వుంటున్నాను. నీ వుదరమునందే వుంటున్నాను. నీవు అర్పితం గావించినవన్నీ నేనే జీర్ణము గావిస్తున్నాను. నేను యీ విధంగా జీర్ణం గావించిన సమస్త సారాన్ని కూడా నీదేహానికే అందిస్తున్నాను. తన వెంటనే, జంటనే, యింటనే వున్నటువంటి దైవాన్ని విస్మరించి కేవలం భగవంతుని నిమిత్తమై బయటి ప్రపంచములో వెతుకుతున్నారు మానవులు. ఏనాటికిని బాహ్యదృష్టి చేత అంతర్భావములు పరిశుద్ధము కావు. కనుక భగవత్ తత్వాన్ని మనం గుర్తించవలెనంటే మానసిక సంబంధమైన పరివర్తన మనకు అత్యవసరము. మనయొక్క నడతలు సరియైనవిగా అభివృద్ధి చేసుకోవాలి. మనయొక్క నడతలందే సర్వమూ కూడి వుంటున్నది. మనము సరియైన భావంతో, పవిత్రమైన హృదయముతో దివ్యమైన మార్గంలో మనం ప్రవేశించాలి. వాటిని గావించుకునే నిమిత్తమై యీ సాధనలన్నీ అభివృద్ధి అవుతూ వచ్చాయి. మనం చేసే ప్రార్థనలుగాని, జపములుగాని, ధ్యానంగాని యివన్నీ మనయొక్క హృదయాన్ని శుద్ధపరచేవి. ఈప్రపంచములో గొప్ప పేరుపొందిన

2251228907

మహనీయులుగాని, మేధావులుగాని, విజ్ఞానులుగాని అందరు కూడా యీ గొప్పతనం దేని వల్ల లభించినదంటే కేవలం ఒక్క ప్రవర్తన వలనే. నడతలు సరిగా లేకుండిన ఎంత ధనవంతుడైనా, ఎంత బలవంతుడైనా, ఎంత విద్యావంతుడైనా కేవలం అనర్హుడే. ధనము కాదు మనకు ఘనతనందించేది. మన దేహబలము కాదు మనకు ఘనత నందించేది. మన మేధాశక్తి కాదు మనకు ఘనత నందించేది. మన నిత్యజీవితము లో నడిచే నడతనే మనకు ఘనత నందిస్తోంది.

ప్రేమస్వరూపులారా! మన నడత ద్వారానే భగవంతుని పొందుటకు కృషి చేయాలి. ఈ నడత లేకుండా ఎన్నిసాధనలు చేసినా అన్ని కూడా వ్యర్థమే. కనుక భగవంతుని భక్తి కలిగిన వ్యక్తులందరూ యీ దివ్యమైన భావమును హృదయమునందు అభివృద్ధి పరచుకొని తద్వారా భగవంతుని సమీపించుటకు తగిన కృషి చేయాలి.

You are all in The kingdom of Sai
You are all in Sai's Home
You are all in Sai's Light
You are all in Sai's Heart
I will bless you in The Holy night
This is your night.

అంతా భగవంతుని యింటిలోనే వున్నాము. జగత్తంతయూ భగవంతుని గృహమే. ఈ సత్యాన్ని మనం గుర్తించినప్పుడు మనకింక బాధలు ఎక్కడనుండి వస్తాయి. భగవంతునికి కోపమని, భగవంతునికి కష్టమని, భగవంతునికి అనేక విధముల విసుగు అని భావిస్తూ వుంటారు. వీరు నిజంగా భగవంతుని యొక్క తత్వాన్ని యే మాత్రం గుర్తించుకోలేదు. పొట్టలో పుండు పడినప్పుడు ఆ పుండును సరియైన రీతిలో నయం గావించుకున్నప్పుడు డాక్టరు ఒక కత్తి తీసుకుని పొట్టను కోస్తాడు. కానీ యీ కోసినటువంటి కోత యీ పేషెంటుపైన కోపంతో చేశాడా? కాదు. కాదు. అది తన మంచి కోసమనే కోశాడు. ఆ వ్యక్తిపైన ప్రేమ వుండటం చేతనే అతనికి నయం చేసి సరియైన టువంటి వ్యక్తిగా తయారు చేయాలని చేసిన పనియిది. అదే విధముగనే కొందరిలో దుర్గుణములనే రోగములు ప్రవేశించినప్పుడు ఆ రోగములు నయం గావించే నిమిత్తమై కొన్ని చికిత్సలు చేయవలసి వస్తుంది. ఈ చికిత్సలు కేవలం ఒక ద్వేషమనిగాని, కోపమనిగాని అయిష్టమనిగాని భావిస్తూ వుంటారు. ఇది కేవలం అల్పబుద్ధుల యొక్క లక్షణము ప్రేమ తత్వాన్ని గుర్తించుకున్న వ్యక్తి అట్టి బుద్ధులకు రవంతైనా అవకాశం యివ్వడు.

ఈనాడు మహనీయుని యొక్క జన్మదినం. ఒక మత ప్రవక్త యొక్క జన్మదినం. జీసస్ ను భగవంతుని బిడ్డగా భావించి భగవంతుడందించిన దూతగా విశ్వసించిన వారు క్రైస్తవులు. ఇలాంటి పవిత్రమైన దినమున మా అనంతపురము

225128908

పాత విద్యార్థినులు messengers of sai అని ప్రతి సంవత్సరము కూడా ఒకరకమైన మార్గాన్ని అనుసరిస్తూ వస్తున్నారు. మనం చదువుకున్నందుకు, స్వామి కళాశాలలో యింతటి వున్నత స్థాయికి వచ్చినందుకు మనం యిచ్చే కృతజ్ఞత యేమిటి? పాత విద్యార్థినుల అదృష్టరాలైన ఒక అమ్మాయి చెప్పింది. మనం ఏం చేస్తున్నాము. భగవంతునికి మనము యిచ్చే కృతజ్ఞత ఏమిటి? అని ప్రశ్నించింది. విద్యార్థినులారా! ఎవరు ఎటు పోయినా నీ భావములు నీవు వున్నంతంగా పెట్టుకొని సమాజంలో ప్రవేశించి సంఘసేవలో మీరు పాల్గొనాలి. నిజమే. ఆ అమ్మాయి చెప్పినట్లుగా స్త్రీలు కొంతకాలంలో వారు గృహిణులై అనేక బంధనలలో, అత్తమామల యొక్క యిచ్ఛలో, భర్త ఆజ్ఞలో మెలగవలసి వస్తుంది. భారతీయ సంస్కృతిని పురస్కరించుకొని భారతదేశంలో వీరికి అంత ప్రత్యేకమైన స్వాతంత్ర్యము లేదు. కాని boys కు ఎక్కడకు పోయినా వారికి స్వాతంత్ర్యము వుంటుంది. ఏ ఉద్యోగం చేసినా, ఏ వ్యాపారము చేసినా, ఏ దేశమునకు పోయినా వారికి అడ్డు తగిలే వారుండరు. వారు సేవలు చేయాలని సంకల్పం చుకుంటే ఏమైనా చేయగలరు. కాని దురదృష్టవశాత్తు వారికలాంటి పవిత్ర భావాలు రావటం లేదు. స్త్రీలకు యిలాంటి పవిత్ర భావాలుండి కూడా స్వతంత్రం లేకుండా పోయింది. కనుక నేటినుండైనా విద్యార్థులు, విద్యార్థినులు మన యిన్స్టిట్యూట్లో చదివినందుకు కృతజ్ఞతా సూచకంగా సేవలు చేసి తాము పవిత్ర నడతలు నడచి యితరులకు ఆదర్శవంతమైన జీవితాన్ని అందించాలని నేను ఆశిస్తున్నాను. కేవలం డిగ్రీలు తీసుకున్నంత మాత్రమున మనం గొప్ప విద్యావంతులమని విర్రవీగటం వెర్రితనము. కేవలం పొట్టకూటి నిమిత్తమై మనం విద్యనంతా వ్యర్థం చేయటం కూడా వెర్రితనమే. నీవు చదువుకున్న చదువులతోటి మానవులను సరియైన మార్గంలో త్రిప్పి వారిని పవిత్ర మార్గంలో ప్రవేశపెట్టటానికి నీ విద్యలు వుపయోగపెట్టాలి.

జానెడు పొట్టనింపుకొన చిక్కులు నొందుచు కోటివిద్యలన్
ఘనిక మీర నేర్చి పరిపూర్ణసుఖంబును పొందలేక యీ
మానవజాతి దుఃఖముల మ్రగ్గగ నేటికి శ్రీపరాత్పరున్
ధ్యానము చేయు భక్తులకు దారిని చూపక యున్న మానవా!

భక్తిలో భగవంతుని ధ్యానము చేయువారికి దారిని చుపడా!

నిద్దురనుండి లేచి మరి నిద్దురపోయెడుదాక పొట్టకై
హద్దును పద్దు లేక వ్యయమొందగ జేయుచు జీవితంబు నీ
విద్దెల ధారపోసి యరవింద దళాక్షుని విస్మరించి యే
పెద్ద సుఖంబు నొందితివో ప్రేలగ యోచన చేయు మానవా!

భగవంతుని మరచి యీ విద్యలలో మీరు యిరువదినాలుగు గంటలు శ్రమము చేసి ఏమి సాధించారంటే మీరేమైనా చెప్పగలరా! మీరు కించిత్తైనా శాంతి సంతోషము లేమై

225128909

నా అనుభవిస్తున్నారా! ఏ మానవున్నైనా what do you want అని అడిగితే I want peace I want peace. peace ప్రపంచములో దొరుకుతుందా? ప్రపంచమంతా pieces. There is no peace. కానీ peace తనయందే వుంటున్నది. ఈ peace ను మనం పొందే విధానం యేమిటి? I want peace. Three words. I - ego. want - desire. ఈ రెండింటిని remove చేస్తే అక్కడ peace ప్రత్యక్షంగా వుంటుంది. అది ఎప్పుడూ కూడా శాశ్వతంగానే వుంటుంది. ఈ ego, desires లో మా peace ని pack చేసి పెడుతున్నాము. ఈ desires ను కూడా కొంత తగ్గించుకోవాలి. ఏమి desires. ఇంత అంతా అని హద్దులు లేవు మా desires కు. అన్నింటికీ చింతే

పుట్టుట ఒక చింత భూమినుండుట చింత
సంసారమొక చింత చావుచింత
బాల్యములో చింత యవ్వనమొక చింత
వార్ధక్యమొక చింత జీవితము చింత
కర్మలన్నియు చింత సంతోషమొక చింత
సర్వచింతలు బాపెడి సర్వేశ్వరుని భక్తి
గానుడి యింకన్నైన ప్రజలార కోర్కెవీర.

ఎంత విజ్ఞానము పెరిగినప్పటికి, ఎంత మేధాశక్తులు పెంచుకున్నప్పటికి జగత్తులో శాంతి లేదు. కారణము బాహ్య దృష్టిని మనం పెంచుకుంటున్నాము. అంతర్దృష్టిని మనం యేమాత్రము అవకాశము నందించటం లేదు.

మనము అందరికంటె చాలా గొప్పవారము. జంతూనాం నరజన్మ దుర్లభం. దైవం మానుష రూపేణ. దైవము మనుష్యాకారములో వెలువడినాడు. ఇలాంటి విలువైన మానవత్వమును మరచిపోయి మాణిక్యము వంటి మానవుని జీవితమును మసి బొగ్గుకు అమ్ముకుంటున్నాము. ఎవరు ఈ జగత్తులో rich man. who is the richest man in the world? who has much satisfaction is the richest man. ఎవడు తృప్తిగా వుంటాడో వాడే rich man. He who has many desires is the poorest man. అన్నీ వుండి కూడను ఈ desires ను పెంచుకొంటం చేత మనము చాలా బీదవారుగా తయారై పోతున్నాము.

ప్రేమస్వరూపులారా! మీరు సాధ్యమైనంత వరకు desires కొంతవరకు అదుపులో పెట్టుకొని జీవితమును ఒక దీర్ఘ ప్రయాణముగా విశ్వసించి ఈ desires ను ఒక లగేజిగా భావించి ఈ ప్రయాణములో అనేక ఇబ్బందులు కలగకుండా వుండే నిమిత్తమై మన లగేజీ తగ్గించుకోటానికి చూడాలి. రైల్వే డిపార్ట్మెంటులో మీరు చూచి వుంటారు Less Luggage more comfort make travel a pleasure. ఈ desires ను తగ్గించుకోవాలి. ఏదో కావలసినంత desires ను మాత్రమే వుంచు

2·25128910

కోవాలి. తినటానికి తిండి వుండాలి. కట్టటానికి బట్ట వుండాలి. వుండటానికి కొంప వుండాలి.
అంతేయింతో రోగము వస్తే మందు కొనటానికి డబ్బు వుండాలి. ఎంత ధనము పెరుగుతుం
దో అంత మనస్సు అశాంతి కూడను పెరుగుతుంది. దీనికి నిద్ర కూడను రాదు. worry.
worry. What is the shape of worry. It is the mental created fear
only. ఏవిధమైన రూపము లేదు. మనమే పెంచుకుంటున్నాం. ఇంక భగవంతుని అను
గ్రహం రాలేదంటే ఎలావస్తుంది? దీనినే వేదాంత పరిభాషలో వైరాగ్యము అని పిలిచారు.
క్రమక్రమేణా కొన్ని కొన్ని బాధ్యతలు తగ్గించుకుంటూ రావాలి. ఈ విధమైన పవిత్ర భావము
లు ప్రపంచమునకు చాటే నిమిత్తమై విద్యార్థులు, విద్యార్థినులు కంకణం కట్టుకోవాలి.
ఇంత కాలము సత్యసాయి విద్యాసంస్థలో వుండినా మనే దానికి యేమి గుర్తు? కుంభవర్ష
ము కురిసిందంటే కించిత్తైనా తేమ వుండాలి కదా! అదేరీతిగా మీరు పది సంవత్సరము
లు పన్నెండు సంవత్సరములు యీ విద్యా సంస్థలో వుండినా మంటే దానిలో అంతరా
ర్థం యేమిటో తెలుసుకొని వుండాలి కదా! ఆ తెలుసుకున్నది ఆచరణలో పెట్టి వుండాలి
కదా! లేకపోతే ప్రయోజనం యేమిటి? Time is value don't waste time.
Time waste is life waste. కాలమును వ్యర్థము చేస్తున్నాము.